# సహజ వనరులు

1. వనరుల లభ్యత- ఆర్థికాభివృద్ధి పరిమాణం, పోకడను నిర్దేశిస్తుందని భావించి నవారు? **జ: ఆర్థర్ లూయిస్**

2. ప్రాథమిక దశలో ఆర్థికాభివృద్ధి ఒక ప్రాం తంలో లభ్యమయ్యే సహజవనరులకు పరిమితమై, ప్రజల ఆదాయాలు, జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తుందని భావించింది? **జ: ఫిషర్**

3. ఆర్థికాభివృద్ధి, వనరుల పరిమాణం మధ్య ధనాత్మక సంబంధం ఉందని చెప్పినవారు?

**జ:సంప్రదాయ ఆర్థిక వేత్తలు**

4. ఆర్థికాభివృద్ధిలో వనరుల లభ్యత ప్రధానాంశం కాదని చెప్పింది? **జ: హారడ్**

5. వనరుల పరిమితి ఆర్థికాభివృద్ధిని నిర్దేశిస్తుందని భావించినవారు? **జ: బౌమల్**

6. వాడకం వల్ల నిల్వలు తగ్గి అంతరించే వనరులు?

**జ:బొగ్గు, చమురు, ఖనిజాలు**

7. ప్రైవేటు రంగంలో అడవులు కొనసాగించరాదని, ప్రైవేటు అడవులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించిన తీర్మానం?

**జ:1952 అటవీ విధాన తీర్మానం**

8. మహానంది రిజర్వాయర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:మధ్యప్రదేశ్**

9. ఫిష్ ఫార్మర్స్ డెవలప్‌మెంట్ ఏజన్సీస్ ఏ ప్రణాళికలో ఏర్పాటు చేశారు?

**జ:5 వ పంచవర్ష ప్రణాళిక**

10. అలోహ ఖనిజాలకు ఉదాహరణ?

**జ:మైకా, డోలమైట్, సోడియం క్లోరైడ్, ఆస్బెస్టస్, లైమ్‌స్టోన్**

11. ఒక దేశ పారిశ్రామికాభివృద్ధిలో ఖనిజ వనరులు ప్రధాన పాత్ర నిర్వహిస్తాయని ఏ ప్రణాళిక పేర్కొంది?

**జ:5వ పంచవర్ష ప్రణాళిక**

12. తావా నీటిపారుదల ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:మధ్యప్రదేశ్**

13. అటవీ పరిశోధనా సంస్థ కార్యాలయం ఎక్కడ ఉంది? **జ: డెహ్రాడూన్**

14. వాడకం వల్ల పరిమాణం తగ్గకుండా పునరుత్పన్నమయ్యే వనరులు?

**జ:గాలి, నీరు, సూర్యరశ్మి, అటవీసంపద, మత్స్యసంపద**

15. ఫరక్కా నీటిపారుదల ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది? **జ: పశ్చిమ బెంగాల్**

16. బాక్సైట్ నిల్వల్లో ప్రపంచంలో భారత్ స్థానం? **జ: 5వ స్థానం**

17. Hutti Gold Field కర్ణాటక రాష్ట్రంలో ఏ జిల్లాలో ఉంది?

**జ:రాయచూర్ జిల్లాలో**

18. Kathalguri గ్యాస్ పవర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది? **జ: అస్సాం**

19. కాపర్ ఓర్ నిల్వలు ఏ రాష్ట్రంలో ఎక్కువ?

**జ:రాజస్థాన్**

20. బొగ్గు ఉత్పత్తిలో ప్రపంచంలో మొదటి స్థానం? **జ: చైనా**

21. మాంగనీసు నిల్వలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం? **జ: కర్ణాటక**

22. 2009-10లో దేశంలో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి? **జ: 33.7 మి. టన్నులు**

23. పైరైట్ ఖనిజం ఏ రాష్ట్రాల్లో ఎక్కువగా లభ్యమవుతుంది? **జ: బీహార్, రాజస్థాన్**

24. గ్రాఫైట్ ఎక్కువ ఉత్పత్తి చేసే రాష్ట్రం?

**జ:ఒరిస్సా**

25. కొత్త జాతీయ ఖనిజ విధానం- 2008 ఏ కమిటీ సిఫార్సుపై ప్రకటించారు?

**జ:హోడా కమిటీ**

26. భద్ర నీటిపారుదల ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది? **జ: కర్ణాటక**

27. 9.2 మిలియన్ టన్నుల యురేనియం ఓర్‌ను ఇటీవల ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?

**జ:మేఘాలయ**

28. డోలమైట్ నిల్వలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం? **జ: ఒరిస్సా**

29. జిప్సం నిల్వలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం?

**జ:రాజస్థాన్**

30. కావాస్ గ్యాస్ పవర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:గుజరాత్**

31. 11వ ప్రణాళికలో అదనపు విద్యుత్ సామర్థ్యం అంచనా?

**జ:78,700 మెగావాట్లు**

32. నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లను ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయదలచింది?

**జ:ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్**

33. Shrimp and fish culture projects ప్రపంచ బ్యాంక్ సహాయంతో ఏ రాష్ట్రాలు చేపట్టాయి?

**జ:ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్**

34. ఫెర్రస్ లోహ ఖనిజాలు?

**జ:ఐరన్, క్రోమియం, మాంగనీసు, నికెల్**

35. హీరాకుడ్ నీటిపారుదల ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది? **జ: ఒరిస్సా**

36. గ్రానైట్ ఎక్కువగా లభ్యమయ్యే రాష్ట్రాలు?

**జ: తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్**

37. Atra గ్యాస్ పవర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:రాజస్థాన్**

38. నర్మద హైడ్రో ఎలక్ట్రిక్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ విండ్ పవర్ ప్లాంట్‌ను ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు?

**జ:బేతల్ జిల్లా(మధ్యప్రదేశ్)లోని కుక్రూ గ్రామంలో**

39. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో సహజ వనరుల ప్రాతినిధ్యం తగ్గడానికి కారణం?

**జ:వ్యవసాయ ఉత్పత్తుల ఆదాయ వ్యాకోచత్వం**

40. కర్జన్ నీటిపారుదల ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది? **జ: గుజరాత్**

41. జాతీయ భూమి నిరుపయోగ బోర్డును ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

**జ:1985**

42. 2025 నాటికి నీటి వినియోగం ఏ మేరకు ఉండగలదని అంచనా?

**జ:105 మి.హె. మీటర్లు**

43. తెహ్రీడామ్ ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:ఉత్తర ప్రదేశ్**

44. కోసి బహుళార్థ సాధక నీటిపారుదల ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:బీహార్**

45. గుజరాత్‌లోని Kakrapar అటామిక్ పవర్ ప్రాజెక్ట్ ఎప్పటి నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుంది? **జ: 2015**

46. జాతీయ అటవీ విధానం ప్రకారం మొత్తం భూ విస్తీర్ణంలో అటవీ భూ విస్తీర్ణం లక్ష్యం? **జ: 33 శాతం**

47. మొత్తం భూ విస్తీర్ణంలో అటవీ విస్తీర్ణం ఏ రాష్ట్రంలో ఎక్కువ? **జ: మిజోరాం**

48. మాగ్నసైట్ తమిళనాడులోని ఏ జిల్లాలో ఉత్పత్తవుతుంది? **జ: సేలం**

49. Brackish Water Fish farmers Development Agencies ఏ ప్రణాళికలో ప్రారంభించారు? **జ: 5వ ప్రణాళిక**

50. జలవనరుల అభివృద్ధికి జాతీయ నీటివనరుల మార్గదర్శక పథకం ఏ ప్రణాళికలో రూపొందించారు? **జ: 10 వ ప్రణాళిక**

51. శబరిమతి నీటిపారుదల ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది? **జ: గుజరాత్**

52. ఎగువ కృష్ణ బహుళార్థ సాధక నీటిపారుదల ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:కర్ణాటక**

53. మైకా నిల్వల్లో రాజస్థాన్ తర్వాత స్థానం ఏ రాష్ట్రం? **జ: ఆంధ్రప్రదేశ్**

54. నికెల్ నిల్వలు ఏ రాష్ట్రంలో ఎక్కువ?

**జ:ఒరిస్సా**

55. జిప్సంను ఏ ఉత్పత్తిలో ఉపయోగిస్తారు?

**జ:సిమెంట్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్**

56. కాల్సైట్ ఖనిజ నిల్వలు ఏ రాష్ట్రాల్లో లభిస్తాయి?

**జ:రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్**

57. మైనింగ్, ఎక్స్‌ప్లోరేషన్‌లో అనుమతించే విదేశీ పెట్టుబడులు? **జ: 50 శాతం**

58. కంగ్ సబాటి నీటిపారుదల ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో ఉంది?

**జ:పశ్చిమ బెంగాల్**

## 2008లో అడిగిన ప్రశ్నలు

1. ఇనుము దేని నుంచి ఎక్కువగా లభిస్తుంది?

**జ:హెమటైట్**

2. భారతదేశంలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేసే రాష్ట్రం?

**జ:జార్ఖండ్**

3. నాగార్జున సాగర్, హీరాకుడ్, దామోదర్‌వాలీ ప్రాజెక్టులు వరుసగా ఏ రాష్ట్రాల్లో ఉన్నాయి?

**జ:ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్**

4. నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఏ నదిపై నిర్మించారు? **జ: కృష్ణ**